# దేవుని ప్రజలను గుర్తించుటకు వాడిన పదజాలము

## (Terminology Used to Identify God's People)

| లూకా సువార్తలో యేసు వాడిన పదజాలం | అపొస్తలుల కార్యములలో పదజాలం |
|---|---|
| దేవుని రాజ్యమును ప్రకటించుట (బాహ్యము). 4:43<br>**చిన్న మందా** మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రికి ఇష్టమైయున్నది. 12:32<br>దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది (అంతర్గతము). 17:20, 21<br>దయగలవిశ్వాసులు సర్వోన్నతుని **కుమారులైయున్నారు**. 6:35<br>"మరియు ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపనియెడల వాడు నా శిష్యుడుకానేరడు."14:27<br>మంచి నేల. 8:15; 13:6-9<br>"దేవుని వాక్యము విని దాని ప్రకారము జరిగించు వీరే నా తల్లియు నా సహోదరులునని వారితో చెప్పెను." 8:21; 11:28<br>క్రైస్తవులు ఉప్పు, వెలుగు; ఇతర శిష్యులు ఉప్పు, వెలుగు అవుటకు మనము సహాయముచేస్తాము. 8:16- 18; 11:33-36; 14:34<br>వెలుగు సంబంధులు దేవుని లోక సంపదపై గృహనిర్వాహకులు. నిత్యనివాసములోనికి వ్యక్తిగత ఆహ్వానము పొందుటకు, వారు దానిని తమ ప్రేమ కార్యము లలో వినియోగిస్తారు. 16:9,12<br>**నీతిమంతుల** పునరుత్థానమందు మనము తిరిగి చెల్లిస్తాము. 14:14 | సంఘము, రక్షింపబడినవారు. 2:47<br>విశ్వాసులు. 2:44; 4:32; 5:12; 9:41; 11:2; 15:23.<br>నీ సేవకులు. 4:29<br>సంఘము. 5:11; 8:1, 3,13; 9:31;11:22,26; 12:1,5; 13:1; 14:27; 15:3,30; 18:22<br>సంఘములు. 16:5<br>ప్రతి సంఘములోను పెద్దలు 14:23. 11:30; 15:2,6, 22; 16:4; 20:17, 28 చూడండి.<br>శిష్యులు. 6:1,7; 9:10,19, 26,36; 11:29; 14:20-22; 18:23,27; 19:9; 20:1; 21:4<br>శిష్యులు క్రైస్తవులనబడిరి. 11:26<br>సహోదరులు. 15:1, 32,33, 36; 17:10; 18:18; 21:7,17; 28: 14, 15<br>పరిశుద్ధపరచబడినవారు. 20:32.<br>**మరి ఏ నామమున**. 4:12, 30; 5:41; 9:14, 21, 27 |

| పత్రికలలో, మనము వివరించబడిన రీతిగా, నేటి దేవుని ప్రనజలు |
|---|
| క్రైస్తవులు క్రీస్తు శరీరమైన సంఘము; దేవుడు తన ఆత్మ ద్వారా నివసించు పరిశుద్ధ మందిరము. ఎఫెసీ. 1:23; 2:21,22; 4:14-16.<br>దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసు నందు సృష్టింప బడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. ఎఫెసీ. 2:10<br>అన్ని జాతులనుండి, జీవన విధానముల నుండి వచ్చిన ప్రజలతో దేవుని గృహము నందు మనము సహ పౌరులము. పరిశుద్ధాత్మ ద్వారా యేసు యాజకత్వమును బట్టి తండ్రి యొద్దకు మనకు వ్యక్తిగత ప్రవేశమున్నది. ఎఫెసీ. 2:14-17<br>యేసు యొక్క విశ్వసించు, సేవచేయు మరియు పరిశుద్ధపరచబడిన శిష్యుల ద్వారా ప్రధానులకు, అధికారులకును సంఘము ద్వారా తన యొక్క నానా విధమైన జ్ఞానము యిప్పుడు తెలియ బడవలెను. ఎఫెసీ. 3:8-11<br>పరిశుద్ధాత్మతో మన సహవాసమును బట్టి మరియు యేసు మన అధిపతి, రక్ష కుడని ఆయన యందలి విశ్వాసమును బట్టి ప్రేమించుటకు మన అంతరంగ పురుషుడు బలపరచబడతాడు. ఎఫెసీ. 3:13-19<br>భూమిమీద క్రైస్తవులు దేవుని ఆలయము. సాతానురాజ్యములో నుండి మార్పు చెందిన అదే ప్రజలము మనము. మనమిప్పుడు భూమిమీద దేవునికి నివాసస్థలముగా ఐక్యముగా కట్టబడు చున్నాము. ఆయన తన ఆత్మద్వారా మనతో నివసిస్తాడు. ఎఫెసీ. 2:22; 1 కొరింథీ. 3:16.<br>మనము క్రీస్తు పత్రికయైయున్నాము. 2 కొరింథీ. 3:2<br>ఆత్మవలన ఆరాధించుచు, క్రీస్తు యేసునందు అతిశయపడుచున్న మనము సున్నతి ఆచరించువారము. ఫిలిప్పీ. 3:3<br>మన పౌరస్థితి పరలోకమందున్నది. ఫిలిప్పీ 3:20<br>"ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేల కొలది దేవదూతల యొద్దకును, పరలోకమందు వ్రాయ బడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవము నకును అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధిపొందిన నీతి మంతుల ఆత్మల యొద్దకును... మీరు వచ్చియున్నారు." హెబ్రీ. 12:22-24<br>మనము నిశ్చలమైన రాజ్యము పొందుచున్నాము. హెబ్రీ. 12:28,29 |

మూడు వరుసలకు పైనున్న శీర్షికలను దయచేసి గమనించండి.

**దేవుని ప్రజలను గుర్తించుటకు వాడిన పదజాలము**

మొదటి చార్టులో దేవుని రాజ్యముతో దేవుని ప్రజలను గుర్తించుటకు యేసు వాడిన పదజాలమును దయచేసి గమనించండి. లూకా తన సువార్తలో ఉపయోగించిన పదజాలము ఇదే.

లోకములో నుండి క్రీస్తులోనికి పిలువబడిన ప్రజలనుగుర్తించుటకు లూకా ద్వారా వాడబడిన పదముల జాబితా మనము రెండవ చార్టులో కలిగిఉన్నాము. సాధారణ ముగా ఈ గుంపు ప్రజలను మనము సంఘమని పిలుస్తాము. ఈ మాట లూకా ద్వారా కూడ వాడబడినది; అయితే, అతడు స్వేచ్ఛగా వాడిన ఇతర పదములను గూర్చి మనము పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

అపొస్తలుల కార్యములలో మనము కనుగొన్న ఈ మాటలన్నీ దేవుని రాజ్యము లోనికి మార్పు చెందిన ప్రజలను గుర్తించుటకు వాడిన వివరణాత్మక మాటలు. మన మెప్పుడును దేవుని యొక్క క్రీస్తు యొక్క రాజ్యము అను ఉద్దేశమును కోల్పోకూడదు (ఎఫెసీ. 5:5). వారి రాజ్యపు సందర్భములో దేవుని యొక్క క్రీస్తు యొక్క సంఘము సరిగా అర్థము చేసికొనబడుతుంది.

మూడవ చార్టులో, పత్రికలలో వాడబడిన పదసముదాయములు మరియు మాటల మరొక పెద్ద జాబితా మనము కలిగియున్నాము. సువార్తలలో యేసు ద్వారా మరియు లూకా యొక్క అపొస్తలుల కార్యముల ద్వారా వాడబడిన మాటలకు పత్రికలు ఇతర కోణములను జతచేసినవి. ఈ అందమైన మాటలన్ని క్రైస్తవులమైన మనము ఏమైయున్నామో లేక ఏమైయుండాలో చెప్పుచున్నవి.

"క్రీస్తుసంఘము" అనేది ఒక గుంపు ప్రజలకు సొంతమైన పేరు కాదు (రోమా 16:16). మనము "బయటకు పిలువబడిన" ఒక గుంపు ప్రజలము. మనము క్రీస్తు సువార్త ద్వారా సాతాను రాజ్యము నుండి పిలువబడిన వారము (రోమా 1:16; అపొ. కార్య.19:6). మనము దేవుని రాజ్యములో రక్షణ పొందిన వారితో చేర్చబడినాము(అపొ. కార్య. 2:47). మనము క్రీస్తునందు దేవుని సంఘమైయున్నాము (1 థెస్స. 2:14).

## చర్చ కొరకైన ప్రశ్నలు

**ఎ. లూకాసువార్తలో యేసు పదజాలము**

1. తండ్రి చిన్న మందకు రాజ్యమును ఎలా ఇచ్చినాడు?
2. ఒక క్రైస్తవుడు రాజ్యమును అంగీకరించినప్పుడు, అతడు లేక ఆమె ఏమి అంగీకరిస్తారు?
3. శిష్యుడంటే ఏమిటి మరియు అతని, ఆమె సిలువ ఏమిటి?
4. నాలుగు నేలలు దేనిని సూచిస్తున్నాయి?
5. లూకా 8:21లో యేసు ముందుగా చూచిన సంఘము యొక్క ఉద్దేశమేమిటి?
6. ఎవరికి క్రైస్తవులు ఉప్పు, వెలుగు?
7. దేనిపై క్రైస్తవులు గృహనిర్వాహకులు?
8. పై ప్రశ్నలకు మీ జవాబులను దయచేసి ఆలోచించండి. మరియు యేసు కట్టుటకు ప్రణాళిక వేసిన సంఘము యొక్క దృశ్యమును వివరించు ఒక సారంశ పేరాగ్రాఫ్ వ్రాయుము.
9. విశ్వాసులైన క్రైస్తవులకు "ప్రతిఫలమిచ్చు దిన" మెప్పుడు?

బి. **అపొస్తలుల కార్యములలో పదజాలము.** రెండవ వరుసలో, క్రీస్తు సంఘ సభ్యుని గుర్తించుటకు లూకా ఉపయోగించిన మాటలను మనము కనుగొంటాము. క్రైస్తవులను క్రీస్తు ఎలా గుర్తించినాడో దానితో అవెలా సరిపోతాయో దయచేసి గమనిం చండి. ఎక్కడ సభ్యులు మొదట క్రైస్తవులని పిలువబడినారు?

సి. **నేడు దేవుని ప్రజలు. సభ్యులు లేకుండా లేక సభ్యులకు విరుద్ధముగా సంఘము ఉనికిలోనికి రాదు. సంఘము అంటే ఒక గుంపు ప్రజలు. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మందిని ఇది కలిగి ఉంటుంది; కాబట్టి ఏదైన ఒక సంఘము యొక్క వివరణ ఆ ప్రజల ఆత్మీయస్థితి యొక్క వివరణద్వారా అర్థము చేసికొనబడుతుంది. ఈ పాఠములో మనము క్రైస్తవుని యొక్క యేసు వివరణను తెలిసికొంటాము మరియు ఆయన అధిపతి రక్షకుడు అయిన తరువాత అపొస్తలుల కార్యములలో వారెలా గుర్తింపబడినారో తెలిసికొంటాము. మన అధ్యనపు ఈ భాగమునందు, క్రైస్తవులు సంఘములో పనిచేస్తుండగా ఈ రెండు వరసలలోని సమాచారము ఎలా పనిచేస్తుందో తెలిసికొంటాము.**

1. క్రైస్తవులు దేవుని చేతిపని ఎలా అయ్యారో వివరించుము. ఆయన ప్రణాళిక మనలో పనిచేస్తుందని మనమెలా నిర్ణయించుకుంటాము? సభ్యులలో దేవుని ప్రణాళిక పనిచేస్తున్నట్లయితే, సంఘము ఏమి చేస్తూ ఉంటుంది?
2. క్రీస్తు సంఘము యొక్క ప్రతి సభ్యునిపై దేవుడు తన ముద్రను ఎలా ఉంచినాడు? ఈ లోకములో తన ఆలయమును ఇదెలా నిర్మిస్తుంది?
3. పరలోకములో ప్రధానులకు అధికారులకు దేవుని జ్ఞానము తెలియజేయ బడుటకు, క్రైస్తవుల నిర్ణయములు, తీర్పులలో ఎవరి జ్ఞానము అన్వయించ బడవలెను?

4. కొన్నిసార్లు మనము "నేను నిన్ను చదివాను" అనుమాట వింటు ఉంటాము. సంభాషణ సందర్భములో దీని అర్థము నేను నిన్ను అర్థము చేసుకొన్నాను అని. క్రైస్తవులను ప్రజలు చదివినప్పుడు ఏమి లేక ఎవరిని వారర్థము చేసి కొంటారు?

5. బైబిలులో సున్నతి అనుమాట పనికిరాని ఒక దానిని తీసివేయుటను సూచించుటకు వాడబడినది. క్రైస్తవులు "సున్నతి" పొందినవారుగా గుర్తించబడి నప్పుడు, అది మనగురించి చెప్పే ఒక విషయమేమిటి?

6. మానవ అభివృద్ధికి గుర్తింపు అనేది చాలా ప్రాముఖ్యమైనది. హెబ్రీ. 12:22, 23లో వివరించబడిన సంఘమునందు మనకు సభ్యత్వము ఉన్నట్లయితే, మననిధులను దాచుకొనుట కొరకు మానవ జీవితములో ఏ వైఖరిపై క్రైస్తవులు దృష్టిపెడతారు?